మేనేజ్‌మెంట్ శాస్త్ర కథలు

# సరైన ఉద్యోగిని ఎంచి, నియమించడం ఎలా?

'లెక్చరు ప్రారంభమయింది. మిమ్మల్ని వెంటనే రమ్మంటున్నారు, డైరెక్టరుగారు' అని వచ్చి చెప్పాడు ప్యూను.

'వస్తానులే. నువ్వెళ్ళు' అన్నాడు గుండూరావు. ఆ సంస్థలో రెండవశ్రేణిలో ఉన్న ఆఫీసరు గుండూరావు.

'వెంటబెట్టుకుని రమ్మన్నారు' అన్నాడు ప్యూను.

'వస్తున్నా, నువ్వు ముందునడు'

'మీ వెనక నడవమన్నారు'

నేను రానుపో అందామనుకున్నాడు గుండూరావు. కానీ ధైర్యం చాలలేదు, డైరెక్టరుగారికి ఆ విధంగా ఎదురుచెప్పడానికి. కానీ ఒళ్ళుమండింది. తన వంటి పరిపాలనా పాటవం కలిగిన ఆఫీసరుని, నువ్వు ట్రైనింగ్ అవాలి ఇప్పుడు అని పీడిస్తున్న డైరెక్టరు నోరు నొక్కెయ్యాలనిపించడం సహజమే. ట్రైనింగ్ అంటే లెక్చర్లు వినాలి. లెక్చరర్లు, ఏవో అమెరికాలో చేసిన ప్రయోగాలని గురించిన పుస్తకాలు చదివి, నాలుగు జోకులు కంఠతాపట్టి, అవి ఎక్కడో అక్కడ, అతికినా అతక్కపోయినా విసిరి, ప్రాణం విసిగిస్తారు. అతనే కాదు మిగతా అందరు ఆఫీసర్లూ విసుక్కుంటూనే వున్నారు. కాఫీ వారికో సౌలభ్యముంది. వింటున్నట్టు నటిస్తూ, కళ్ళు మూసుకుని నిద్రపోగలరు. గుండూరావుకి అలాటి సౌకర్యం కొరవడింది. ఓ పట్టాన నిద్రపట్టదు. పక్క మంచంమీద పడుకున్న భార్య అటూ ఇటూ కదిలినా, డిస్టర్బు అయిపోయానని కసురుకుంటాడు. ఒక చెవితోవిని రెండో చెవి ద్వారా విడిచెయ్యడమనే కళ కూడా అతనికి అబ్బలేదు.

పెర్సొనెల్ మేనేజిమెంటు మీద ఆ ట్రైనింగ్ ప్రోగ్రాము. ఆ నాటి ప్రారంభపాఠం, సరైన ఉద్యోగిని ఎంచుకుని, నియమించడం ఎలా అన్న విషయం. పెర్సొనెల్ మేనేజిమెంటు అనగా, ఒక సంస్థలో పనిచేసేవారి నందరిని ఎలా చూసుకోవాలి. ఎలా వారి నించి పనిరాబట్టుకోవాలి అన్న విషయంట. గుండూరావుకి తనకి చాలా అనుభవముందని, ఈ

అనిపించుకుంటున్న తనకా ఈ పాఠాలు! అం యువా
ఇదో కొత్త వెర్రి. ప్రతి పని ఒక కళ అని, ( నానికి
పునాది ఒక మానసిక సిద్ధాంతమనీ, అదంతా కలిపి
ఒక శాస్త్రమనీ పుస్తకాలు వ్రాసి లెక్చర్లు దం చడం.
ఇది వరకు తన పెళ్లాం అంటూవుండేది. : నాలుగు
దుకాణాలు తిరిగి, రెండు మూడువందల చీరలు



విషయాలన్నీ తనకి తెలుసునని నిశ్చితాభిప్రాయం. ఆఫీసుల్లో, ఎవరో కొద్దిమంది పెద్ద ఆఫీసర్లు తప్ప మిగతా ఎవ్వరూ పనిచెయ్యరు, మరీ అవసరమైతే తప్ప. కనుక ఎవరి స్థానంలో వారిని ఉంచాలి. పనిచెయ్యకపోతే ఫైను వేస్తాం. పనిష్మెంటు ఇస్తాం. ఉద్యోగం పీకేస్తాం అని బెదిరించాలి. భయమే పనిరాబట్టుకోడానికి మహా మంత్రం. ఇది జీర్ణించుకుపోయిన జీవుడు గుండూరావు. ఇదంతా మార్చేసి ఏవో కొత్త సూత్రాలు నేర్చుకోవాలిట. పనిచేయించుకోవడం చేతకాని వాళ్లకి చెప్పాలిగానీ, ఆఫీసునంతా గడగడలాడించి, గుండూరావుగారు లేకపోతే ఈ సంస్థ ఏమయిపోతుందో

చూపి, ఒక మంచి చీరకొనడ ;ం ఒక కళ అని!
ఉద్గ్రంథం ( వ్రాయవచ్చునేమో!
గొణుక్కుంటూనే వెళ్లి ముందు సీటులో
కూర్చున్నాడు గుండూరావు.

నాలుగు ఉపోద్ఘాత వాక్యా ;లు చెప్పిన లెక్చరరు
"ఆధునిక బోధనా విధానం పూర్తిగా
మారిపోయింది. నేను ఉపన ్యాసం ఇవ్వడం, మీరు
వినడంకాదు ఇప్పుడు. మీ లో ఒకరు లేచి, ఏ
విధంగా మీ ఉద్యోగానికి సెలెక్టు అయ్యారో
చెప్పాలి. అందులో ఏది స వ్యంగా జరిగిందో ఏది
అశాస్త్రీయమో మనం చర్ ్చిద్దాం! అన్నాడు గుడ్లు
ఉరిమి చూస్తున్న గుండూ ారావుని సవాలు చేసినట్టు"

అయ్యా. మీరు తేచి చెప్పండి. మీకు ఈ సంస్థలో ప్రథమంగా ఉద్యోగం ఎలా లభించింది. ఏ విధంగా మీరు సెలెక్టు అయ్యారు. గుందూరావు, నుదుటిని స్పృజించుకుంటూ ఫ్లాష్‌బాక్ పద్ధతిని చెప్పుకుపోవడం ప్రారంభించాడు.

"ఓ పత్రికలో ఈ సంస్థలో ఒక ఉద్యోగానికి దరఖాస్తులు కోరడమైనది" అన్న ఒక ప్రకటన చూశాను. ఆ ప్రకటనలో ఉండవలసిన విద్యార్హతలు, అనుభవం పేర్కొనబడ్డాయి. ఏ విధమైన కాన్వాసింగు పనికిరాదు. ఎవరైనా, ఎవరి ద్వారానైనా ఒత్తిడి తేవడానికి ప్రయత్నిస్తే వారిని ఉద్యోగానికి అనర్హులు అని పరిగణించి, వారి దరఖాస్తులు చూడనే చూడబడవు" అని వుంది.

**ఒక ఉద్యోగస్థుడిని సెలక్ట్ చెయ్యాలంటే! వినియోగించవలసిన సూత్రాలు అనుభవం మీదే నేర్చుకోవాలి. 'విశ్వాసం విసర్జించు. అనుమానం విశదీకరించు'**




నాకలాగా ఎవరూ సహాయం చేసే వారులేరు. అర్హతలు, అనుభవం నాకు ఉన్నాయి అనిపించి, గాలిపటం ఎగరేసినట్టు నా దరఖాస్తు పంపించాను. గాలి వాటం బాగుంది. ఇంటర్వ్యూకి పిలుపొచ్చింది వెళ్లాను. ఆ రోజుల్లో ఈ ఆఫీసు ఈ మంచి భవనంలో వుండేదీ కాదు. ఓ పాతబిల్డింగు మూడో అంతస్తులో ఓ పోర్షనులో వుండేది. మెట్ల పక్కనున్న గోడలమీద కిల్లీ ఉమ్ములు, పైన బూజులు. ఇంత ఖరాబుగావున్న భవనంలోవున్న సంస్థ ఇంకా ఎంత ఖరారుబుగా వుంటుందో, వొదులుకుని ఇంటికి పోదామా అనిపించింది. కానీ ఉద్యోగం తెచ్చేజీతం అవసరం. ఈ సంస్థ ఎలా ఏడిస్తే నాకేం, నా జీతంరాళ్ళు నాకు సకాలంలో ముట్టితే చాలుగదా అని మనసు గట్టిచేసుకుని అన్నిమెట్లూ ఎక్కి ఆఫీసుకి చేరుకున్నాను. ఆ రోజుల్లో దరఖాస్తుదారుల్ని చిరునవ్వుతో ఆహ్వానించి కూచోపెట్టడానికి, అందమైన సెక్రటరీ అమ్మాయిలు వుండే వారుకాదు. స్టూలుమీద కూర్చుని కునుకుతీస్తూనే బీడీ కాలుస్తున్న ఒక ప్యూను మమ్మల్ని వరసలో కూర్చోపెట్టాడు. నావంతు వచ్చినప్పుడు, కోర్టులో సాక్షుల్ని హాజరు పెట్టడానికి పిలిచే గొంతుకతో నాపేరు కేకపెట్టాడు. అప్పటిదాకా చాలా ధైర్యంగావున్న నాకు ఆ కేకతో కాళ్ళు ఒణకడం ప్రారంభించాయి. లోపలికి మెల్లిగా వెళ్లాను. అప్పటి డైరెక్టరు స్వయంగా ఇంటర్వ్యూ చేస్తున్నాడు. కూర్చో అన్నాడు. మనిషి చక్కని దుస్తుల్లో వున్నాడుకానీ, కంఠం ప్యూను గొంతుక కంటె కర్కశంగా ఉంది. కుర్చీలో చతికిలబడ్డాను. నా అప్లికేషను కాగితాలు ఆయన చేతులో వున్నాయి. వాటిని ఓ మారు చూశాడు.

"అయితే నువ్వు ఎంఏ పాసయ్యావన్నమాట."

అన్నమాట కాదు, ఉన్నమాట అందామనుకున్నాను. కానీ నోరు సంబాళించుకుని 'అవునండి' అన్నాను.

అంత చదివిన వాడివి ఈ చిన్న ఉద్యోగానికి ఎందుకు తయారయావు.? ఈ వెర్రి ప్రశ్నకి జవాబు ఏం చెప్పను. నాకు ఉద్యోగం కావాలిసార్ అన్నాను వినమ్రతతో.

"ఎందుకు?" మరో వెర్రి ప్రశ్న.

అది తెచ్చే జీతానికి. అందామనుకున్నానుకానీ, ఆకర్షణీయమైన జవాబు చెప్పాలని, 'ఉద్యోగం పురుష లక్షణం కనుక' అన్నాను.

ఆయనకది నచ్చినట్టుంది. అయితే కష్టపడి పనిచేస్తావా?

"తప్పకుండా"

"నేనేం చెబితే అది శ్రద్ధాభక్తులతో చెయ్యాలి"

"తు.చ తప్పకుండా"

"ఈ సంస్థలో ఒళ్ళు దాచుకునే పనిదొంగలు చాలామంది వున్నారు. వాళ్లలాటి వాడివి కాదు గదా నువ్వు."

"కాను సార్"

"ఈ ఆఫీసులో పనిచేస్తున్నవారిలో నీ చుట్టాలెవరన్నా ఉన్నారా?"

"ఈ ఆఫీసులోనే కాదు ఈ ఊళ్లో కూడా చుట్టాలెవరూ లేరు.

"నీకు చుట్టాలే లేరా?"

"వున్నారు"

"ఎక్కడ"

"మా ఊళ్లో"

"ఎక్కడ మీ ఊరు?" ఈ మాపులో చూపించు, మీ ఊరెక్కడుందో?"

గోడమీద ఒక ఇండియా మాపువేళ్లాడుతోంది. నలుసంత మా వూరు, అందులో ఎక్కడా కనిపించలేదు.

"ఎంఏ పాసయావంటావు. మాపు చదవడంరాదా!"

ఇంత ఒడ్డూ పొడుగూ వున్నావు, తేలుమంత్రం రాదా అన్నట్టుంది ప్రశ్న. అయితే ఏం? ప్రశ్నవేసింది. నాకు ఉద్యోగం ఇచ్చే డైరెక్టరు శంఖంలో పోసిన తీర్థంలాగ ఆయన వేసిన ప్రశ్నలన్నీ సవ్యమే అవుతాయి.

"నాచ్చునండి. కానీ ఈ మాపులో మా గ్రామంలేదు. ఇదేం మాపో పెద్ద పెద్ద పట్నాలే"

**సోమంచి యజ్ఞన్నశాస్త్రి**

లేవు. ఈ చుట్టుపక్కల ఎక్కడో వుండివుంటుంది అని ఉజ్జాయింపుగా ఒక చోటు చూపించాను.

'సరేసరే. నీ వాళ్లెవరూ ఈ సమీపంలో లేరు'

'అవును. లేరు'

'ఈ సంస్థలో నువ్వు ఎవరినీ ఎరగవు'

'ఎరగను'

ఈ సంస్థని గురించికానీ, నన్ను గురించి కానీ ఎవరూ చెప్పిన మాటలు వినవు.

'నాకెవరు చెబుతారు?'

"తిరిగి ప్రశ్న జవాబుకాదు. నువ్వు చెప్పవలసింది జవాబే. ప్రశ్న వెయ్యగలిగినది నేనే"

సందేహంలేదు. నేనెవరు చెప్పినమాట వినను.

ఆల్ రైట్. కొందరు చెప్పుడుమాటలు నమ్మేస్తారు. అందుకు హెచ్చరించవలసొచ్చింది. రెట్టించి హెచ్చరిస్తున్నాను. ఎవరినీ సాధారణంగా నమ్మకూడదు. కీడెంచి మేలెంచమన్నారుకదా! అనుమానించి, పరీక్షచేసి మరీ ముందుకు సాగాలి. ఎవరెవరికో ఉద్యోగం ఇవ్వమని ఎవరెవరో సిఫారసులు చేశారు. నేను సిఫారసులకి, బెదిరింపులకి లొంగేవాడిని కాను.

లొంగకూడదు.


అవును.

'ఆఫీసులో పనిచేస్తున్న వాళ్ళు ఏవేవో చెబుతారు. ఏవీ నమ్మకూడదు. స్వయంగా తెలుసుకోవాలి'

'నిజమే'

నిన్ను ఇప్పుడు సెలెక్టు చేస్తాననుకో. నీ మాటలన్నీ నమ్మేస్తానని కానీ, నీ చేతలన్నీ ఆమోదించేస్తాననికానీ అనుకోకూడదు.

## టి.వి. మహిమ



"పులుసు బాగుంది"

"పక్కింటి పార్వతి పంపిందండీ"

"వేపుడుకూర భలేగుంది"

"ఎదురింటి ఈశ్వరి ఇచ్చిందండీ"

"చారు అద్భుతం"

"శివరావ్ భార్య చేసింది"

"ఆ అలాగా ఇంతికీ నీవేం చేసావ్?"

టీవీలో మహాభారతం చూస్తూ కూర్చున్నానండీ.

అనుకోను.

'నా అపనమ్మకాన్ని తట్టుకుని నీ శక్తి సామర్థ్యాలు నిరూపించుకోవాలి. ఇందుకు సిద్ధమేనా?'

'సిద్ధం. మనసులో అనుకున్నాను, నా జీతం నాకిస్తే దేనికైనా సిద్ధమే నంటాను.

జ్ఞాపకముంచుకో. అపనమ్మకమన్న పునాది మీద మనం నిర్మించుకుంటే మన కెప్పుడూ నిరాశకలగదు.

'అవును నేలమీద కూర్చున్నవాడిని కిందకి ఎవరు తోసెయ్యగలరు!"

కరెక్టు! ఈ అపనమ్మకాన్ని పద్మవ్యూహంలా ఛేదించుకు రాగలిగిన వాడు. గొప్పవాడవుతాడు.

ఆయన చెప్పిన వాటికన్నిటికీ తలవూపాను.

నాలుగో రోజున నాకు ఆయన ఉద్యోగం ఇచ్చినట్టు లేఖ అందింది. ఆయన తరిఫీదులో, ఈ సంస్థలో పాతుకుపోయాను. పైకి పాకేశాను.

తన కథనం పూర్తిచేశాడు గుండూరావ్.

'దట్ ఈజ్ ఆల్ రాంగ్' అన్నాడు లెక్చరరు.

నే చెప్పిన దాంట్లో రాంగ్ ఏమీలేదండి. నన్ను సెలెక్టుచేసిన ఆఫీసరు తన ఆఫీసులో ఎవరిని నమ్మలేదు. ఇంటర్వ్యూలో నా శక్తి సామర్థ్యాలు అంచనావేసి, నేనే ఈ ఉద్యోగానికి అర్హుడననికాని, అథవా మంచి పనిమంతుడననికానీ నాకీ ఉద్యోగం ఇవ్వలేదు. నేనెవరి సిఫారసు తీసుకురాలేదు కనుక, నన్ను ఆయన ఏమి చెబితే దానికి తల ఊపాను కనుక నాకీ ఉద్యోగం ఇచ్చాడు.

ఒక ఉద్యోగస్థుడిని సెలెక్టు చెయ్యాలంటే, వినియోగించవలసిన సూత్రాలు అనుభవం మీద నేర్చుకున్నాను "విశ్వాసం విసర్జించు అనుమానం విశదీకరించు"

లెక్చరర్ నిర్ఘాంతపోయాడు. నోటమాట రాలేదు చాలా సేపటివరకు.

'హారిడ్. హారిడ్. అందుకే దేశం ఇలా తగలడిపోతోంది' అని గొణుక్కున్నాడు.

గొణిగినంత మాత్రాన పరిస్థితి మారుతుందా. ఇప్పుడు మనదేశంలో ఎవడూ మంచివాడని కానీ, లంచగొండి కాదని కాని మనం నమ్ముతున్నామా? బలమైన శిఫారసో, అంతకిమించిన బరువైన దక్షిణో వుంటేగానీ ఉద్యోగం దొరుకుతుందని నమ్మగలమా?' ○

అక్కడ
నేను రాజుని
నేనే అన్నీ,
గొప్ప పాటగాణ్ణి,
నా పాటకు నేనే 'అభిమాన' శ్రోతని
గొప్ప రచయితని నృత్యతారని
విమర్శకులుండరు అక్కడ
గొప్ప అందగాణ్ణి,
అందం కంపారిటివే కనుక
అక్కడ
నేనొక్కడినుండే చల్లని 'రూమ్'లో
"బాత్ రూమ్"లో

—సాయి

## ఓ(ఢ)న్లీ

